www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ ప్రతి అక్షరం జనం కోసం..

పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar**

కరీంనగర్ | సంపుటి : 02 | సంచిక : 312 | మంగళవారం | 13 మే, 2025



02

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు




02

## యూపీఐ సేవల్లో తీవ్ర అంతరాయం

వ్యాపారులు, వినియోగ దారుల ఆందోళన



02

## ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

## ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం

- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పీవోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలిసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలిసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం



పాకిస్తాన్ కాచుకో.. ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు.

**న్యూఢిల్లీ,మే 12 :** ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత

మిగతా 2 లో

## కాల్పుల విరమణ వెనక వాణిజ్య బెదిరింపులు

స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



02




03

## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

### ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు

లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన

ఐటీ కంపెనీ ప్రారంభోత్సవంతో సీఎం రేవంత్

## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

సీపీఆర్వో ఆయోధ్యరెడ్డికి అవకాశం



03

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

ఆర్టీ కమిషన్ల నియామకం.. అందాల పోటీలపై వివరణ

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి



03

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవబెట్టే యత్నంలో సీఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు




04

## ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి

- పాక్ పౌరులకు నష్టం కలగకుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఏకే భార్తీ వెల్లడి

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఏకే భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు.

## బీజేపీ, బీఆర్‌ఎస్‌లు రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



**ప్రజానావ, ఖమ్మం:** బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప

మిగతా 3 లో

## సీఎం రేవంత్‌పై ఈటల అనుచిత వ్యాఖ్యలు

మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

భాషను మార్చుకోవాలని సూచన




04

మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు.

## నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని

ఇస్రో చైర్మన్ వీ.నారాయణన్ వెల్లడి



**న్యూఢిల్లీ,మే 12 :** పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు

మిగతా 2 లో



## ఆపరేషన్ సిందూర్ విజయం

- నేటినుంచి బీజేపీ తిరంగాయాత్ర
- ప్రజల్లోకి సైనిక దళాల సామర్థ్యం

**న్యూఢిల్లీ,మే 12 :** ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర చేపట్టాలని బీజేపీ నిర్ణయించింది. 11 రోజులపాటు ఇది కొనసాగనుంది. ఈ నెల 13 నుంచి అంటే

మిగతా 2 లో

# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

## కాల్పుల విరమణ వెనక వాణిజ్య బెదిరింపులు

### స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**న్యూఢిల్లీ,మే 12 :** భారత్– పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయని, దీనికి తమ యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో వాణిజ్యం నిలిపేస్తానంటూ ఇరుదేశాలకూ స్పష్టం చేశానని.. ఈ క్రమంలో అవి అంగీకారానికి వచ్చాయని మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్యం అనే అస్త్రాన్ని తాను వాడినట్లుగా ఇతరులెవరూ వాడలేదన్నారు. భారత్– పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు మా యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించింది. తద్వారా రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ప్రమాదకర ఘర్షణకు ముగింపు పలికింది. ఇరుదేశాల నాయకత్వం దృఢంగా, శక్తిమంతంగా ఉంది. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్నారు. ఈ విషయంలో మేం చాలా సాయం చేశాం. వాణిజ్యం విషయంలోనూ అండగా ఉన్నాం. 'మీతో (భారత్, పాక్) వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోనున్నాం. ఉద్రిక్తతలకు ముగింపు పలకండి. అలా అయితేనే.. ముందడుగు వేస్తాం. లేకపోతే.. ఎటు–వంటి వాణిజ్యం చేయబోం' అని చెప్పాను. దీంతో ఆ రెండు దేశాలు సానుకూలంగా స్పందించాయని ట్రంప్ తెలిపారు. తాను వాడినట్లు– ఇతరులెవరూ వాణిజ్యాన్ని ఉపయోగించలేదని చెప్పారు. ఇరు దేశాలతో కలిసి కశ్మీర్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అంతకుముందు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన తన తొలి విడత పాలన సమయంలో కూడా కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధపడ్డారు. నాటి పాక్, భారత్ ప్రధానుల వద్ద దీన్ని ప్రస్తావించారు. కానీ, భారత్ నాడు మూడో పక్షం జోక్యాన్ని సున్నితంగా తిరస్కరించింది. దీంతో ట్రంప్ ఈ విషయంలో పెద్దగా వ్యాఖ్యలు చేయలేదు.

## మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

### భారత్ కూల్చివేతపై పాక్ స్పందన

**ఇస్లామాబాద్,మే 12 :** ఆపరేషన్ సిందూర్ ÷–లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

## నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

మొదటి పేజీ తరువాయి



24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ– 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ ప్రసంగిస్తూ ... భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు–, డ్రోన్ –టె–క్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటు–న్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. భద్రతాపరమైన అంశాలతో పాటు– ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, –టె–లీ–ఎడ్యుకేషన్, –టె–లీ–మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్–1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**ప్రజానావ, హైదరాబాద్ :** నగరంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. నగరంలోని నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు–చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన అమన్‌జైన్(32), తన భార్యతో కలిసి కోకాపేటలోని మైహోం అపార్టుమెంట్స్ లోని ఒకటో టవర్‌లో నివాసం ఉంటు–న్నాడు. కుంగుబాటు–కు లోనుకావడంతో కొంత కాలంగా అమన్ జైన్ చికిత్స తీసుకుంటు–న్నాడు. ఈ క్రమంలో గత శనివారం ఉదయం అమన్‌జైన్.. 32వ అంతస్తుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటు–ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు– పోలీసులు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి



వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు. ఉగ్రవాదుల తండాలను ధ్వంసం చేశాయని, ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం

చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సాన–ుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుఒకనే మిసైళు,, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజాన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷–టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్ధాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన


తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు– ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.

పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**ప్రజానావ, హైదరాబాద్ :** ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్,



సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని.. పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ. అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది. ఇక బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ హైదరాబాద్ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు– హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని హెచ్చరించింది.

## ఆపరేషన్ సిందూర్ విజయం

మొదటి పేజీ తరువాయి

మంగళవారం నుంచే దీనిని చేపట్టబోతున్నారు. పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో బిజెపి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర పేరిట 11 రోజుల పాటు గ్రామగ్రామాన యాత్ర చేపట్టనుంది. మే 13న ప్రారంభం కానున్న ఈ తిరంగా యాత్ర ఈ నెల 23వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఈ యాత్రా ప్రచారం కొనసాగనుంది. తిరంగా యాత్ర నిర్వహణపై చర్చించేందుకు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు పలువురు పార్టీ అగ్రనేతలు ఆదివారం సమావేశమయ్యారు. తాజాగా సోమవారం కూడా తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో సమావేశమైన నడ్డా తుది కసరత్తు పూర్తి చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం విజయవంతంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో చేపట్టబోయే ఈ ప్రచారంలో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు ప్రజలను సమీకరించనున్నట్లు భాజపా నేతలు తెలిపారు. ఈ యాత్రలో పలువురు కేంద్రమంత్రులు, భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ప్రధానంగా సైనిక బలగాల సామర్థ్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, పాక్ దుర్నీతిని ఎండగట్టేలా యాత్ర సాగనుంది.

## యూపీఐ సేవల్లో తీవ్రఅంతరాయం

### వ్యాపారులు, వినియోగదారుల ఆందోళన

**న్యూఢిల్లీ,మే 12 :** యూపీఐ సేవల్లో సోమవారం మళ్లీ అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా మనీ పంపించుకునేందుకు ప్రయత్నించిన అనేక మంది వినియోగదారులు నిరాశకు గురయ్యారు. ఈ సమస్య వల్ల లావాదేవీలు పూర్తి కాకపోవడంతో పలువురు యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫాం ÷ృ వేదికగా వారి సమస్య గురించి ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన మీమ్స్, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సర్వీస్ డౌన్–టైమ్‌లను ట్రాక్ చేసే డౌన్‌డి–టె–క్టర్ వెబ్‌సైట్ ప్రకారం, దాదాపు 850 మంది ఈ సమస్య గురించి ప్రస్తావించారు. అంతేకాదు, 62 శాతం మంది డబ్బులు బదిలీ చేయడంలో సమస్యలు ఎదుర్కొనగా, 21 శాతం మంది యాప్‌లు సరిగ్గా పని చేయకపోవడంపై ఫిర్యాదు చేశారు. కేవలం 17 శాతం మంది మాత్రమే చెల్లింపుల సమస్యల గురించి పేర్కొన్నారు. ఈ సమస్య కారణంగా యూపీఐ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దేశంలో ఆర్థిక లావాదేవీలు ప్రస్తుతం యూపీఐ నుంచి ఎక్కువగా జరుగుతున్నాయి. చిన్న చిన్న దుకాణాల నుంచి పెద్ద షాపింగ్ మాల్స్ వరకు, టీ– స్టాల్స్ నుంచి రెస్టారెంట్ల వరకు అందరూ యూపీఐని వినియోగిస్తున్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
మంగళవారం 13 మే 2025 కరీంనగర్


# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

### ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు
### లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
### ఐటీ కంపెనీ ప్రారంభోత్సవంతో సీఎం రేవంత్



**ప్రజానావ, హైదరాబాద్:** తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.



## బీజేపీ, బీఆర్ఎస్‌లు రెండూ ఒక్కటే

మొదటి పేజీ తరువాయి

మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ భేటీ

### ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ

**ప్రజానావ, హైదరాబాద్ :** గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

### సీపీఆర్వో ఆయోధ్యరెడ్డికి అవకాశం



**ప్రజానావ, హైదరాబాద్:** ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడుగురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన పీవీ శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్టు కాగా.. యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మొహిసిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆలస్యంపై సుప్రీంకోర్టు 2025 జనవరిలో ఆందోళన వ్యక్తం చేసి, నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చే సేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను రాష్ట్ర సర్కారు రాజ్‌భవన్‌కు పంపింది. రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కమిషనర్లను ప్రభుత్వం నియమించింది.

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
### లక్షా 75 వేల ఎకరాలను కుదవబెట్టే యత్నంలో సీఎం
### మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**ప్రజానావ, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు,

వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజ్‌లో తాకట్టు- పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్సేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

### నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు


**ప్రజానావ, హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు-ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

## కగార్ ఆగడంతో మావోల దుశ్చర్య

### ఇన్‌ఫార్మర్ల నెపంతో నలుగురి హత్య
### మావోల మృతదేహాలు బంధువులకు అప్పగింత



**ప్రజానావ, భద్రాచలం:** ఆపరేషన్ కగార్ ఆగిపోవడంతో ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. జిల్లాలోని వేర్వేరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇన్ఫార్మర్ల నెపంతో ఆదివారం రాత్రి నలుగురు వ్యక్తులను కిరాతకంగా హత్య చేశారు. ఒకే రోజు జరిగిన ఈ ఘటనతో ఆయా ప్రాంతాల్లోని ఆదివాసీలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఘటనలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఇకపోతే తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ఉసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా గత నెల 22 నుంచి 17 రోజుల పాటు- మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భారీ ఆపరేషన్ జరిగిన సంగతి తెలిసిందే. ఇక్కడి అటవీ ప్రాంతంలో మే 7న జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందిన 20 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న భద్రత బలగాలు.. వాటిని బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం ప్రక్రియ ముగిసినట్లు-గా పోలీసులు సోమవారం వెల్లడించారు. 11 మృతదేహాలను కుటు-ంబ సభ్యులకు అప్పగించినట్లు- తెలిపారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు- వెల్లడించారు.





# ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి

**పాక్‌లో పౌరులకు నష్టం కలగుండా దాడులు**

**ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం**

**అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు**

**ఎయిర్ మార్షల్ ఏకే భార్తీ వెల్లడి**




**న్యూఢిల్లీ,మే 12 :** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉపయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదొక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు. తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలి గామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# వంద బెడ్స్ ఆస్పత్రిగా పరిగి కమ్యూనిటీ సెంటర్

**హాస్పిటల్ భవనం నిర్మాణానికి మంత్రి దామోదర శంకుస్థాపన**

**ప్రజానావ, వికారాబాద్:** పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద బెడ్ల ఏరియా హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు సుమారు రూ.26 కోట్ల వ్యయం వెచ్చించి, రెండు సంవత్సరాల్లో కొత్త హాస్పిటల్‌ను ప్రజల సేవకోసం అందుబాటు లోకి తెచ్చే దిశగా వారు చర్యలు తీసుకుంటు-న్నారని తెలిపారు. హాస్పిటల్‌లో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా పరిగిలో హాస్పిటల్ భవనం నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేకంగా, కిడ్నీ పేషెంట్ల కోసం డయాలసిస్ సెంటర్‌లో బెడ్లు, మిషన్ల సంఖ్య పెంచే ప్రక్రియను ప్రారంభించామన్నారు. హాస్పిటల్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు-చేయడం ద్వారా, రోడ్డు ప్రమాదాలు ఇతర ఎమర్జెన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడే సదుపాయాలు అందజేస్తామని చెప్పారు. అంబులెన్స్ సేవలను మరింత మెరుగుపరచేందుకు, కొత్త అంబులెన్స్‌లు తీసుకురావడంపై దృష్టి పెట్టిన మంత్రి, ముఖ్యంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్‌ను పది నిమిషాలకు తగ్గించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు- చెప్పారు. ఇటీ-వలే 213 కొత్త అంబులెన్స్‌లను గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, భవిష్యత్తులో మరిన్ని అంబులెన్స్లు అందుబాటు-లోకి తీసుకొచ్చే వాగ్దానం చేశారు. పరిగిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు- చేసే దిశగా పరిశీలన చేపడుతున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గతేడాది 16 కొత్త నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నర్సింగ్ విద్యను అందించడం, యువతకు దేశం , విదేశాలలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసినట్లు-, మరో 2300 పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా త్వరలో పూర్తి కానున్నట్లు- వెల్లడించారు. హెల్త్ క్యాంపెయిన్లు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్) క్లినిక్స్ ఏర్పాటు- చేయడం, అలాగే 4 రీజనల్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటు- పై కూడా దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజలు తమ ఆహార అలవాట్లను సరిదిద్దుకుని, వ్యాయామం చేయడం ద్వారా వ్యాధుల నుండి రక్షించుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటళ్ల రూపురేఖలను మార్చి, వాటిని ఆకర్షణీయంగా , పేషెంట్లకు సౌకర్యవంతమైన వాటిగా మారుస్తామని, ఈ కార్యక్రమం ద్వారా మె-రుగైన వైద్య సేవలు అందించబడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందరె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాక్, టిబెట్‌లలో భూకంపం

**పది కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు.. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడి**



**న్యూఢిల్లీ,మే12 :** పాకిస్థాన్, టిబెట్లలో భారీ భూకంపం సంభవించింది. పాక్‌లో రెక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది. టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ విషయాన్ని వెల్లడించింది. పాక్‌లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావంతో మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయాన్ని ఎన్‌సీఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'సోమవారం మధ్యాహ్నం 1.26 గంటలకు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో గుర్తించడం జరిగిందని పేర్కొంది. ప్రపంచంలోనే తరచుగా భూకంపాలు సంభవించే దేశాలలో పాకిస్థాన్ కూడా ఒకటి. ఈ దేశంలోని చాలా ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తుంటాయి. చాలా శక్తివంతమైన భూకంపాలు సంభవించే అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ బౌగోళికంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య విస్తరించి ఉంది. యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున బలూచిస్తాన్, గిరిజన ప్రాంతాలు, ఖైబర్ ఫంఖ్తున్వ్కా, గిల్గిట్-బాల్టిస్థాన్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఇక దక్షిణాసియాలని భారత్ ప్లేట్ వాయువ్య అంచున సింధ్, పంజాబ్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఈ రెండు టెక్టోనిక్ ప్లేట్స్ ఢీకొనడం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తున్నాయని ఎన్‌సీఎస్ అధికారులు వివరించారు. ఇకపోతే టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని, దీనివల్ల భూకంపం తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కాగా మే 8న భూకంపం వచ్చిందని, అది 3.7 తీవ్రతతో ఈ ప్రాంతాన్ని కుదిపేసిందని పేర్కొంది. ఇలాంటి భూకంపాలు భూమి ఉపరితలానికి దగ్గరగా ఎక్కువ శక్తిని విడుదల చేయడం వల్ల లోతైన భూకంపాల కంటే ప్రమాదకరమైనవని, ఇది బలమైన భూప్రకంపనలకు భవన నిర్మాణాలు కూలిపోయి.. ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని ఎన్‌సీఎస్ తెలిపింది. కాగా ఇటీ-వల కాలంలో భూకంపాలు ప్రజలకు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయి. తరచూ ఏదో ఒక దేశంలో భూకంపం సంభవిస్తోంది. ఇటీవలే థాయిలాండ్‌లో సంభవించిన భూకంపం వల్ల తీవ్ర ఆస్తి, ప్రాణనష్టం కలిగింది. కొద్ది రోజుల క్రితమే భారత్, పాకిస్థాన్‌లలో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగలేదు. తాజాగా టిబెట్‌లో భూకంపం సంభవించింది. అయితే ఇప్పటి వరకు ప్రాణ నష్టం జరగలేదని తెలియవచ్చింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# సీఎం రేవంత్‌పై ఈటల అనుచిత వ్యాఖ్యలు

**మండిపడ్డ పిసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**భాషను మార్చుకోవాలని సూచన**



**ప్రజానావ, హైదరాబాద్ :** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్ కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

# హరీశ్‌రావు, కవితలను సాగనంపే యత్నం

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంచలన వ్యాఖ్యలు**



**ప్రజానావ, హైదరాబాద్ :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు-దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీ-ఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు. కరివేపాకులా కవితను బీఆర్ఎస్‌లో చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు కవిత మాట్లాడితే బాగుండేదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.

# యువకుడిని హత్య చేసిన గంజాయి ముఠా

**ప్రజానావ, హైదరాబాద్ :** సనగరంలో గంజాయి ఓ ముఠా రెచ్చిపోయింది. నగరంలోని కెపిహెచ్‌బి పరిధి సర్దార్‌పటేల్ నగర్‌లో ఓ యువకుడిపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్దార్ పటేల్ నగర్‌లోని ఒక పార్కులో అర్థరాత్రి గంజాయి సేవిస్తూ అల్లరి చేస్తున్న గంజాయి గ్యాంగ్‌ను పక్కనే ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వెంకటరమణ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించాడు. అయితే గంజాయి మత్తులో ఉన్న ముఠా ఆగ్రహంతో వెంకటరమణపై దాడి చేశారు. ఇనుప రాడ్డుతో గుండెల్లో పొడిచి దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# బాధితుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించి, బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మహేశ్ బీ గితే తెలిపారు. గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల అర్జీదారుల నుంచి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. దీంతో ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాశ్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కల్యాణమడపంలో వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈఓ కే.వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.

- ప్రజానావ, వేములవాడ

# గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- గోశాల షెడ్లలో ఫాగర్స్ యంత్రాలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రాజరాజేశ్వరస్వామి గోశాల తనిఖీ

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని గోవుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆలయ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, సౌకర్యాలను పరిశీలించి, వాటి సంఖ్య పై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడతూ ఎండా కాలం నేపథ్యంలో గోవుల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత, తాగునీరు విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వాటికి టీకాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

### గోవుల వయసు ఆధారంగా...

గోవుల వయసు ఆధారంగా వాటిని వివిధ షెడ్ లలో పెట్టాలని, గోశాలలోని షెడ్లలో ఫాగర్స్ (నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని గోవులకు సరిపడా పచ్చిగడ్డిని మరింత అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ తో కూడిన పరికరాన్ని పెట్టాలని తద్వారా కోడెల పంపిణీ అనంతరం వాటి యొక్క లొకేషన్ ట్రాకింగ్ చేయవచ్చని పేర్కొన్నారు. వీటిని త్వరితగతిన సేకరించాలని అధికారులు సూచించారు. అనంతరం గోవులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఏఈవో శ్రీనివాస్, గోశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# రుద్రవరంలో గౌతమ బుద్ధ పౌర్ణమి వేడుకలు

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో డా. బీఆర్ అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం గౌతమ బుద్ధ పౌర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతమ్ బుద్ధుని విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షులు ఎరుగొక్కుల రమేశ్ మాట్లాడుతూ అశాంతి మయ ప్రపంచంలో మనుషులు శాంతి కోసం పరితపిస్తున్నారని, శాంతిని వెతికే ప్రతి మనిషి బుద్ధి మార్గానికి రాక తప్పదన్నారు. మనుషులు మధ్య ఉన్న అసమానతులను తొలగించి సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని కోరుతూ చల్లని చిరునవ్వుతో బుద్ధుడు పరితపించారని తెలిపారు. అనంతరం రుద్రవరం గ్రామ ప్రజలందరికీ బుద్ధ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల నవీన్, ఉపాధ్యక్షుడు వంకాయల కనకయ్య, ప్రధాన కార్యదర్శి ఏరు గొక్కుల వీరేందర్, రమేశ్, లక్ష్మణ్, సురేశ్, వంకాయల రాజశేఖర్, వంకాయల భూమయ్య, సంఘం మాజీ అధ్యక్షుడు వంకాయల అనిల్ కుమార్, కుల సభ్యులు పాల్గొన్నారు.



# నిర్ణీత గడువులోగా దరఖాస్తులు పరిష్కరించాలి

### ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా స్పందించారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంపుతామని బెదిరించిన వారికి జైలు, జరిమానా

**ప్రజానావ, సిరిసిల్ల:** ఓ వ్యక్తి యొక్క ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించడమే కాకుండా ఇంటి ప్రహరీ కూలగొట్టి చంపుతామని బెదిరించిన కేసులో ఐదుగురు వ్యక్తులకు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 6వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ స్థాయి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. సీఐ వివరాల మేరకు.. సిరిసిల్ల పట్టణం చంద్రంపేట గ్రామానికి చెందిన అరుణ అనే మహిళ ఇంటి చుట్టూ ఖాళీ ప్రదేశం ఉండడంతో పంచాయతీ వారి అనుమతితో ప్రహరీ నిర్మించుకున్నారు. ఈ క్రమంలో ఎర్ర మల్లేశం అనే వ్యక్తి తన భూమిలో ప్రహరీ కట్టారని ఎర్ర రాజవ్వ, ఎర్ర సుజాత, ఎడవల్లి మల్లవ్వ, జింక దేవవ్వతో కలిసి 2018 మార్చి 28న అరుణ ఇంటి వద్దలేనిది చూసి ఇంటి వెనకలా ప్రహరీని కూలగొట్టారు. ఇది గమనించిన అదే గ్రామానికి చెందిన కర్రె పోచవ్వ విషయాన్ని అరుణకు చెప్పగా ఇద్దరు కలిసి గోడ ఎందుకు కూలగొట్టుతున్నారని ప్రశ్నించారు. దీంతో వారిని ఇష్టానుసారంగా తిడుతూ గడ్డపారతో పొడిచి గాయపరిచేందుకు ప్రయత్నించిచారు. దీంతో అక్కడే ఉన్న నర్మేట లక్ష్మణ్, రగుడు లక్ష్మణ్ వారిని కాపాడారు. ఈ ఘటనలో ఐదుగురిపై సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి విచారణ అధికారి కేసు నమోదు చేసిన అనంతరం ఎండీ లియాకత్ అలీ కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు. సీఎంఎస్ శ్రావణ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేశ్ 11మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల్ల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఏ.ప్రవీణ్ నేరస్తులకు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 6వేల జరిమానా విధించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు.

# రేపు వేములవాడ బంద్

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా జూన్ 15 నుంచి మూసివేస్తామనడంపై ఈనెల 14న వేములవాడలో బంద్ పాటించాలని రాజన్న ఆలయ పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1100 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన దేవతామూర్తులను తొలగించొద్దని, భక్తులను యథావిధిగా దర్శనాలకు అనుమతించాలని కోరారు. ఆలయాన్ని మూసివేయడంతో చాలా మంది వ్యాపారులు తమ ఉపాధి కోల్పోతారన్నారు. విస్తరణ పనులను ఎన్నేళ్లలో పూర్తి చేస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# 13 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభం: డీఈవో



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** ఉపాధ్యాయులకు వేసవిలో నిర్వహించనున్న ఉపాధ్యాయ శిక్షణను ఈనెల 13వ తేది నుండి మూడు దశలుగా అనగా 13 నుండి 17 వరకు మొదటి దశలో, రెండవ దశలో 20 నుంచి 24 వరకు, మూడవ దశలో 27 నుంచి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య తెలిపారు. మొదటి దశలో భాగంగా గణితము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆసిఫాబాద్, ఆంగ్లము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జనకాపూర్, సాంఘిక శాస్త్రము తెలంగాణ మోడల్ స్కూల్ ఆసిఫాబాద్, మండల స్థాయి రిసోర్స్ పర్సన్ లకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రత్యేక విద్య మరియు ఉర్దూ మీడియం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఉర్దూ మీడియం వారికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం ఆసిఫాబాద్ లో ఈనెల 13 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధిగా హాజరు కావాలని అన్నారు. డిడిఓలు తమ పరిధిలోని ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యాలా చూడాలని అన్నారు. శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు బోధన మెలకువలను మెరుగు పరుచుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో పాఠశాలలను బలోపేతం చేస్తూ 2025 - 26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంచుటకు కృషి చేయాలన్నారు.

# మారుమూల గ్రామాలకు రోడ్లే లక్ష్యం

## అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

### పీఆర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

### జిల్లాలో రూ.44 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ప్రజానావ, ఆసిఫాబాద్ :** మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని, జిల్లాలోని రెబ్బెన మండలంలో కొమురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు చేపట్టిన రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం జిల్లాలోని రెబ్బెన మండలంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో కొమురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మితో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయల సి ఆర్ ఆర్ నిధులను జిల్లాలో రహదారుల నిర్మాణానికి కేటాయించడం జరిగిందని, కొమురవెల్లి నుండి కిష్టాపూర్ వరకు 2 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎంతోకాలంగా ఈ ప్రాంతంలో సరైన రోడ్డు సౌకర్యం లేక వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రహదారి నిర్మాణ పనులను వెంటనే చేపట్టి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో 44 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతి గ్రామంలో సి సి రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పిస్తూ మండల కేంద్రానికి అనుసంధానం చేసి రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గూడు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని గిరిజనులకు ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బి టి రహదారి నిర్మాణ పనులను వర్షాలు ప్రారంభం కాకముందే జూన్ 15 వ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారును ఆదేశించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులపై సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అన్ని గ్రామాలకు బిటి రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని, పనులు నాణ్యతగా చేయాలని తెలిపారు. పనులలో జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలని, ఈ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమన్వయంతో చర్యలు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ప్రజానావ, ఆసిఫాబాద్ :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైనూర్ మండలం ఊషేగాం, పోచంలొద్ది గ్రామాలకు చెందిన రైతులు తమ పంపుసెట్లు, వ్యవసాయ బావులకు త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికల్ పేట మండలం గుంట్లపేట గ్రామానికి చెందిన గిరుగుల సాగర్ తాను దివ్యాంగుడినని తనకు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన బొమ్మకంటి మంజుల తన దివ్యాంగ ధ్రువపత్రం పునరుద్ధరించి తనకు వచ్చే దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం ఖమన గ్రామానికి చెందిన జాడి జయబాయి తనకు రావలసిన వారసత్వ భూమి తనకు రాకుండా ఇతరులకు విక్రయించడం జరిగిందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామానికి చెందిన చునార్ కర్ లక్ష్మి తన భూమి కొలతలు జరిపి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామానికి చెందిన పొట్టి ధర్మయ్య తాను బెజ్జూర్ సహకార బ్యాంకు నుండి ట్రాక్టర్ రుణం 5 లక్షల రూపాయలు పొందేనని, ఎలాంటి బాకీ లేకుండా పూర్తిగా చెల్లించానని, కానీ తాను బకాయి ఉన్నట్లు నోటీసు జారీ చేశారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన గంధం మంజుల బాయి తనకు షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ నుండి బోరు బావి, విద్యుత్ సౌకర్యం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన రెడ్డి ఉమారాణి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం పర్సనంబాల గ్రామానికి చెందిన ఆదే యాదవ్ తనకు 65 సంవత్సరాల వయసు ఉందని, వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి మండలంలో 17 కోట్ల రూపాయలతో ఐటిడిఏ నిధులు ద్వారా నిర్మించిన బీటీ రోడ్ రహదారుల ప్రారంభోత్సం, బీటీ రోడ్ రెన్యువల్ రోడ్ పాత బస్టాండ్ నుంచి చాకపల్లి వరకు రూ.2.45కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు మంత్రి సీతక్క, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, కలెక్టర్ కుమార్ దీపక్, ఐటీడీఏ పీవో సోమవారం తన పర్యటనలో భాగంగా శంకుస్థాపన చేశారు. అనంతరం బెల్లంపల్లి మండలంలోని చాకపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్విగ్రహం ఏర్పాటు చేసిన ముడిమడుగుల శంకర్ దంపతులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఎంఎల్ఏ వినోద్ మాట్లాడుతూ సమాజంలోఅంటరానితనాన్ని, కుల వివక్షకు,గురవుతున్న వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అంబేద్కర్ గారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఇన్చార్జి విశ్వప్రసాద్ రావు, ఆర్డీఓ హరికృష్ణ, ఏసీపీ రవికుమార్, అంబేద్కర్ విగ్రహ దాత ముడిమడుగుల శంకర్, ముడిమడుగుల మహేందర్, అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ మాల స్వీకరించిన అరిగెల



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** జిల్లా కేంద్రానికి సమీపంలో పెద్ద వాగు నది తీరాన ఉన్న కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో సోమవారం ఉదయం బీజేపీ సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు హనుమాన్ మాలను స్వీకరించారు. ఆలయ అర్చకులు శిరీష్ శర్మ ప్రత్యేక పూజలు చేసి అరిగెల కు హనుమాన్ మాల వేశారు. ఈ నెల 22 జరిగే హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మాల వేయడం జరిగిందని భాజపా సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు తెలిపారు. వీరి వెంట సీనియర్ న్యాయవాది దీపక్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండ వెంకన్న, నాయకులు శ్రీశైలం యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఎస్హెచ్‌జీ సభ్యులకు ఎరువులు పురుగు మందుల దుకాణాలు

ఎస్హెచ్‌జీ సభ్యులకు ఎరువులు పురుగు మందుల దుకాణాలు



**ప్రజానావ, సిరిసిల్ల:** ఇందిరా మహిళా శక్తి లో భాగంగా జిల్లాలోని ఎనిమిది మహిళా స్వశక్తి సంఘాలకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాల లైసెన్సు లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి కింద ఎస్ హెచ్ జీ లు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో జిల్లాలోని పలు సంఘాల బాధ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎనిమిది మహిళా స్వశక్తి సంఘాలకు లైసెన్సు లను పంపిణీ చేశారు. వేములవాడలోని శ్రీ ధనలక్ష్మి మండల సమాఖ్య సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్, ముస్తాబాద్ లోని గాయత్రి గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, వేములవాడ శివరామ్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, కోనరావుపేట విశ్వదర్శిని గ్రామ సమాఖ్య సంఘం, గంభీరావుపేట విజయలక్ష్మి గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట భాగ్యశ్రీ గ్రామైక్య సంఘం, తంగళ్ళపల్లి వినాయక పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారికి విక్రయాల లైసెన్సులు అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలి

### ప్రజావాణిలో ఎస్పీ శ్రీనివాస రావు



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్ఐ , సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని , పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
మంగళవారం 13 మే 2025 కరీంనగర్


# టెస్టులకు కోహ్లీ గుడ్‌బై..

**ఇంగ్లాండ్ పర్యటనకు ముందుకు టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తారని వస్తున్న వార్తలే నిజమయ్యాయి. తాజాగా కింగ్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2011లో జమైకాలోని కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌పై అరంగేట్రం చేసిన విరాట్, సుమారు 14 ఏళ్ల పాటు అద్భుతమైన కెరీర్‌ను ఆస్వాదించాడు. అలా తన టెస్ట్ కెరీర్‌లో నమోదైన కోహ్లీ రికార్డులను ఓసారి నెమర వేసుకుందాం.**



రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ క్రికెటర్ విరాట్

**న్యూఢిల్లీ:** 14 ఏళ్లపాటు భారత్ తరఫున టెస్టులకు ప్రాతినిధ్యం వహించిన విరాట్, తన కెరీర్‌లో 123 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. భారత కెప్టెన్‌గా అత్యధిక పరుగులు (5864) చేశాడు. మొత్తం 30 సెంచరీలు బాదాడు. కాగా, 2025 జనవరి 3వ తేదీన ఆస్ట్రేలియాతో కోహ్లీ చివరి టెస్టు ఆడాడు. టీమ్ ఇండియా తరఫున టెస్ట్?లో అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచాడు విరాట్ కోహ్లీ. 68 టెస్టులకు నాయకత్వం వహించిన అతడు 58.82 విజయశాతంతో 40 విజయాలు సాధించాడు. కోహ్లీ నాయకత్వంలో టీమ్ ఇండియా విదేశాల్లో ల్యాండ్ మార్క్ విజయాలు సాధించింది. వాటిలో ఫస్ట్ అండ్ బెస్ట్ ఆస్ట్రేలియా సిరీస్ విజయం (2018-2019). ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి ఆసియా కెప్టెన్‌గా రికార్డు సృష్టించారు. టెస్ట్‌ల్లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన టీమ్‌ఇండియా ప్లేయర్‌గా విరాట్(7) నిలిచాడు. సచిన్, సెహ్వాగ్ రికార్డులను బ్రేక్ చేశాడు. వరుసగా నాలుగు టెస్ట్ సిరీసుల్లో నాలుగు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక బ్యాటర్ కోహ్లీనే.

రాహుల్ ద్రవిడ్, డ్రాన్ బ్రాడ్‌మెన్‌ను అధిగమించాడు. విరాట్ కోహ్లీ 2008లో భారత్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ తన తొలి టెస్ట్ ఆడడానికి 3 సంవత్సరాలు వేచి ఉండాల్సి వచ్చింది. 2011 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళ్లింది. విరాట్ కోహ్లీ జమైకాలో కింగ్‌స్టన్‌లోని సబీనా పార్క్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ మొదటి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 15 పరుగులు చేశాడు. అదే సంవత్సరం వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌పై విరాట్ కోహ్లీ తొలి అర్ధ సెంచరీ చేశాడు. 2012 ప్రారంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో మొదటి రెండు టెస్టుల్లో విఫలమైన తర్వాత.. విరాట్ మూడో మ్యాచ్‌లో 75 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన చివరి టెస్టులో భారత్ ఓడిపోయింది కానీ విరాట్ 116 పరుగుల ఇన్నింగ్స్‌తో మెరిశాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. విరాట్ కోహ్లీ భారత్ తరఫున 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో కోహ్లీ 46.85 సగటుతో 30 సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ టెస్టుల్లో ఏడు డబుల్ సెంచరీలతో టెస్ట్ ఫార్మాట్‌లో తనను తాను ఒక లెజెండ్‌గా నిరూపించుకున్నాడు. అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ సునీల్ గవాస్కర్(4), సచిన్ టెండూల్కర్(6), వీరేంద్ర సెహ్వాగ్(6), రాహుల్ ద్రవిడ్(5) కంటే చాలా ముందున్నాడు. భారత్ తరఫున అత్యధిక టెస్టులు గెలిచిన కెప్టెన్‌గా కూడా విరాట్ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా 40 టెస్టుల్లో విజయం సాధించింది. రెండు స్థానంలో ఉన్న ఎంఎస్ ధోని పేరు మీద 27 విజయాలు ఉన్నాయి. భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ మాత్రమే కోహ్లీ కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఈ ముగ్గురూ 10 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు. సెంచరీల పరంగా విరాట్ కోహ్లీ నాల్గవ స్థానంలో ఉన్నాడు. సెంచరీలలో కూడా సచిన్, ద్రవిడ్, గవాస్కర్ పేర్లు కోహ్లీ కంటే ముందున్నారు. తన కెరీర్‌లో చివరి టెస్టును ఆస్ట్రేలియాతో సిడ్నీలో ఆడాడు.

## విరాట్ వీడ్కోలు.. కారణాలేంటి?

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త చక్రం జూన్‌లో ప్రారంభం కానుంది. ఒక చక్రం రెండు సంవత్సరాలు ఉంటుంది. దీని తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. రెండేళ్ల పాటు టెస్ట్ ఆడటం విరాట్ కోహ్లీకి కష్టమే. ఈ పరిస్థితిలో యువ ఆటగాళ్లు ఆడితే ఫైనల్ వచ్చే సమయానికి వారు మంచి అనుభవాన్ని పొందుతారు. విరాట్ కోహ్లీ చాలా కాలంగా టెస్టుల్లో అంతగా రాణించలేక పోతున్నాడు. 2019 చివరి నాటికి విరాట్ కోహ్లీ టెస్ట్ సగటు దాదాపు 55గా ఉంది. ఇప్పుడు అది 47 కంటే తక్కువకు పడిపోయింది. 2020 నుంచి విరాట్ టెస్టుల్లో కేవలం మూడు సెంచరీలు మాత్రమే చేశాడు. ఈ కాలంలో విరాట్ సగటు 35 కంటే తక్కువగా ఉంది. విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌లో తన బలహీనతలలో ఒకదానితో చాలా ఇబ్బంది పడ్డాడు. ఆఫ్ స్టంప్ వెలుపల బంతుల్లో విరాట్ కోహ్లీ ఎక్కువగా ఔట్ అవుతున్నాడు. గత ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ అలాగే ఔట్ అయ్యాడు. ప్రతిసారీ బంతి అతని బ్యాట్ అంచును తాకి ఔట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 36 సంవత్సరాలు. రెండేళ్ల తర్వాత అంటే 2027లో వన్డే ప్రపంచ కప్ జరగనుంది. రోహిత్ లాగే విరాట్ దృష్టి అంతా వన్డే ప్రపంచ కప్ పైనే ఉన్నట్లు అనిపిస్తోంది. భారత్ చివరిసారిగా 2023లో ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఆ జట్టు అక్కడ ఓడిపోయింది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసినందుకు విరాట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కూడా నిలిచాడు. విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్‌తో విసిగిపోయాడు. విరాట్ కోహ్లీకి ఇక ఈ ఫార్మాట్‌లో ఆడాలనే కోరిక లేదు. ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా విరాట్ కోహ్లీ తన సహచరులతో చాలా సార్లు నా పని అయిపోయిందని చెప్పాడు.

## కోహ్లీ మిస్సయ్యే 5 భారీ రికార్డులు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్ నుంచి ఎప్పుడైనా రిటైర్ కావచ్చు. కోహ్లీ రెడ్ బాల్ క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. అయితే విరాట్ ఇప్పుడు రిటైర్ కావడం బీసీసీఐకి ఇష్టం లేదు. తన నిర్ణయంపై మళ్లీ ఒకసారి ఆలోచించుకోవాలని బీసీసీఐ విరాట్ కోహ్లీని కోరింది. ఇప్పుడు విరాట్ తన నిర్ణయాన్ని మార్చుకుంటాడో లేదో చూడాలి. విరాట్ తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే టెస్టుల్లో అనేక రికార్డులను కోల్పోతాడు. విరాట్ కోహ్లీ మిస్సయ్యే 5 రికార్డుల గురించి తెలుసుకుందాం. విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తే అక్కడ అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచే అవకాశం కూడా ఉంటుంది. ఇంగ్లాండ్‌లో 17 టెస్టుల్లో విరాట్ కోహ్లీ 33 సగటుతో 1096 పరుగులు చేశాడు. ఇంగ్లీష్ గడ్డపై సచిన్ 30 ఇన్నింగ్స్‌ల్లో 54 సగటుతో 1575 పరుగులు చేశాడు. ఈ పర్యటనలో దానిని అధిగమించే అవకాశం ఉంటుంది. వన్డే, టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగులు చేసిన గొప్ప బ్యాటర్‌గా రికార్డు సాధించనున్నాడు. విరాట్ కోహ్లీ వన్డేల్లో ఈ రికార్డును ఎప్పుడో దాటాడు కానీ ప్రస్తుతం టెస్టుల్లో 9230 పరుగులు మాత్రమే చేశాడు. విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్ నిర్ణయానికి కట్టుబడి ఉంటే 10 వేల పరుగులు పూర్తి చేయడానికి ముందే టెస్ట్ క్రికెట్‌ను వదిలివేసినట్లు అవుతుంది. భారత్ ఇప్పటివరకు 589 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా.. ఆ జట్టు 181 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది.



సచిన్ టెండూల్కర్ గరిష్టంగా 72 విజయాలలో ప్లేయింగ్ 11లో భాగంగా ఉన్నాడు. విరాట్ 62 మ్యాచ్‌ల విజయాల్లో భాగమయ్యాడు. సచిన్ రికార్డును బద్దలు కొట్టే అవకాశం ఉంది కానీ విరాట్ రిటైర్ అయితే వెనుకబడిపోతాడు. భారత్ గెలిచిన టెస్ట్ మ్యాచులలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచే అవకాశం కూడా ఉంది. సచిన్ టెండూల్కర్ 72 టెస్టుల్లో 113 ఇన్నింగ్స్‌ల్లో 5946 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4746 పరుగులు చేశాడు. సచిన్ రికార్డును బద్దలు కొట్టాలంటే కోహ్లీకి 1201 పరుగులు అవసరం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. భారత మాజీ కెప్టెన్ 40 మ్యాచ్‌ల్లో 2716 పరుగులు చేశాడు. రోహిత్ రిటైర్ అయ్యాడు. విరాట్ 46 మ్యాచ్‌ల్లో 2617 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. ఒకవేళ విరాట్ రిటైర్ అయితే రోహిత్ రికార్డు చెక్కు చెదరకుండా ఉంటుంది.

## కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడు

- క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్

**ముంబై:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ స్పందించాడు. కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడని కొనియాడని సచిన్.. తన ఆటతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచాడని చెప్పాడు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ మరింత సక్సెస్ సాధించాలని ఆకాంక్షించాడు. విరాట్ కోహ్లీ సోమవారం సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగభరితమైన పోస్ట్‌తో టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. గుండె నిండా సంతోషంతో తనకు నచ్చిన ఆట నుంచి తప్పుకుంటున్నానని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు. కోహ్లీ రిటైర్మెంట్‌పై ఎక్స్‌వేదికగా స్పందించిన సచిన్.. ఓ సంఘటనను గుర్తు చేసుకున్నాడు. తన చివరి టెస్ట్ మ్యాచ్ రోజు కోహ్లీ చేసిన పని ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపాడు. 'కోహ్లీ.. నువ్వు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో నాకు ఓ అద్భుతమైన ఘటన గుర్తుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం నా చివరి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా.. నువ్వు మీ దివంగత తండ్రి ఇచ్చిన ఓ దారాన్ని నాకు బహుమతిగా ఇచ్చేందుకు ప్రయత్నించావు. అది నీ వ్యక్తిగతమైనది కావడంతో నేను స్వీకరించలేకపోయాను. అయితే ఆ చర్య నా హృదయాన్ని హత్తుకుంది. నా మనసులో చిరస్థాయిగా ఉండిపోయింది. అలాంటి దారాన్ని నేను ఇవ్వలేను. దయచేసి నా అభిమానాన్ని, అభినందనలను స్వీకరించండి. నీ ఆటతో ఎంతో యువ క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చావు. పరుగుల కంటే ఎక్కువే ఈ భారత క్రికెట్‌కు అందించావు. నీ అద్భుతమైన కెరీర్‌కు అభినందనలు.'అని సచిన్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 టెస్టులు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సక్సెస్‌ఫుల్ టీమిండియా కెప్టెన్. అతని సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా 40 మ్యాచ్‌లు గెలిచింది. మరో 770 పరుగులు చేసుంటే కోహ్లీ 10వేల పరుగుల క్లబ్‌లో చేరేవాడు.




## కోహ్లీ రిటైర్మెంట్‌పై అనుష్కశర్మ భావోద్వేగం

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ సోమవారం టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో సుదీర్ఘ పోస్ట్‌తో ముగించాడు. 2011 జూన్‌లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన విరాట్ కోహ్లీ 14 ఏళ్ల అనంతరం టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. విరాట్ కోహ్లీ చివరిసారిగా 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆడుతూ కనిపించాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌పై ఆయన సతీమణి అనుష్క శర్మ స్పందించారు. టెస్టులు ఆడుతున్నప్పుడు విరాట్ కోహ్లీ రిటైర్ కావాలని అనుష్క కోరుకుంది. కానీ విరాట్ కోహ్లీ అలా చేయలేదు. అనుష్కశర్మ ఇన్‌స్టాలో ఇలా రాసుకొచ్చింది. " అభిమానులు కోహ్లీ రికార్డులు, మైలురాళ్ల గురించి మాట్లాడుకుంటారు. కానీ నేను నువ్వు ఎప్పుడూ చూపించని కన్నీళ్లను, ఎవరూ చూడని పోరాటాలను ఈ ఫార్మాట్‌పై మీరు చూపిన ప్రేమను చూశాను. ఇదంతా నిన్ను ఎంత దూరం చేసిందో నాకు తెలుసు. ప్రతి టెస్ట్ సిరీస్ తర్వాత కొంచెం తెలివిగా, వినయంగా తిరిగి వస్తారు. మీరు ఎదగడం చూడటం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. తెల్ల జెర్సీలో ఆడుతున్నప్పుడే నువ్వు రిటైర్ అవుతావని అనుకున్నాను. కానీ నువ్వు నీ మనసు మాట విన్నావు. నువ్వు ఎంతో గొప్పపేరును సంపాదించావని చెప్పాలనుకుంటున్నా." అంటూ అనుష్క శర్మ భావోద్వేగ పోస్ట్ చేశారు. బాలీవుడ్ నటీమణులు, క్రికెటర్లు తరచుగా ప్రకటన చిత్రాలలో కనిపిస్తారు. కొన్ని మీడియా నివేదికల ప్రకారం.. విరాట్, అనుష్క ఒక షాంపూ కోసం ప్రకటనలో నటించారు. ఇది వారి మొదటి సమావేశం కాగా.. దీన తర్వాత మాత్రమే డేటింగ్ ప్రారంభమైంది. కొన్ని సంవత్సరాలు డేటింగ్ తర్వాత అనుష్క శర్మ, విరాట్ కోహ్లీ డిసెంబర్ 2017లో వివాహం చేసుకున్నారు. జనవరి 11, 2021న అనుష్క కుమార్తె వామికకు జన్మనిచ్చింది. ఫిబ్రవరి 15, 2024న కుమారుడు 'అకాయ్'కు జన్మనిచ్చింది. ఈ రోజుల్లో అనుష్క సినిమాలకు దూరంగా ఉంది. తన పిల్లలను పెంచడానికి తన సమయాన్ని కేటాయిస్తోంది. విరాట్ కూడా ఎక్కువ సమయం కుటుంబంతోనే గడుపుతున్నాడు.

## కెరీర్‌ను గొప్పగా ముగించాలి

- భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

**అహ్మదాబాద్:** టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. విరాట్ కోహ్లీ బీసీసీఐకి సమాచారం ఇచ్చాడు. ఈ విషయంలో ఫ్యాన్స్‌తో పాటు క్రీడా లోకం ఆశ్చర్యానికి గురైంది. విరాట్ రిటైర్మెంట్ కావద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. అభిమానుల నుంచి అనుభవజ్ఞులైన క్రికెటర్ల వరకు విరాట్ కోహ్లీని ఒప్పించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ కూడా విరాట్ రిటైర్మెంట్ తీసుకోవద్దని సలహా ఇచ్చాడు. దీనితో పాటు విరాట్ ఇప్పుడు టెస్ట్ నుంచి ఎందుకు రిటైర్ కాకూడదో కూడా మహ్మద్ కైఫ్ చెప్పాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో క్రికెట్ వర్గాలు ఆయనను అలా చేయవద్దని ఒప్పించడానికి



ప్రయత్నిస్తున్నాయి. భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ కూడా కోహ్లీని రిటైర్ కావద్దని విజ్ఞప్తి చేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ గురించి బీసీసీఐకి తెలియజేశాడు. ఈ వార్త వచ్చినప్పటి నుంచి ఇది ప్రతిచోటా చర్చించబడుతోంది. జూన్ 20న ఇంగ్లాండ్‌తో ప్రారంభమయ్యే 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాలని కోహ్లీని కోరుతూ మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశాడు. మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో విరాట్ కోహ్లీ కోసం ఒక ప్రత్యేక సందేశం ఇచ్చాడు. విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ వెళ్లి తన సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలని ఆయన అన్నారు. టీ20 ప్రపంచ కప్ లాంటి గొప్ప విజయంతో విరాట్ కోహ్లీ తన కెరీర్‌ను ముగించాలని కూడా కైఫ్ అన్నాడు. భారత సింహం విరాట్ కోహ్లీ ఇప్పుడు విశ్రాంతి తీసుకునే మూడ్‌లో ఉన్నాడని కైఫ్ పేర్కొన్నాడు. కోహ్లీ మనసు రిటైర్మెంట్ వైపు పయనిస్తోందని.. ఇంగ్లాండ్ వెళ్లి అక్కడ తన సత్తాను నిరూపించుకుని.. కెరీర్‌ను గొప్పగా ముగించాలని తాను అనుకుంటున్నానని అన్నాడు. మహ్మద్ కైఫ్ కంటే ముందు బ్రియాన్ లార్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ వింటి దిగ్గజాలు కూడా కోహ్లీని రిటైర్ కావద్దని కోరారు. ఇంగ్లాండ్ సిరీస్‌లో కోహ్లీ అనుభవం భారత్‌కు అవసరమని నవజ్యోత్ సింగ్ సిద్ధూ అన్నారు. బ్రియాన్ లారా కూడా సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ అవసరం చాలా ఉందని.. కోహ్లీ రిటైర్ కాబోదని లారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో మిగిలిన కాలంలో 60 కంటే ఎక్కువ సగటును కలిగి ఉంటాడని బ్రియాన్ లారా అన్నారు. విరాట్ కోహ్లీ 2011లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ 123 టెస్ట్ మ్యాచ్‌ల్లో 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ తర్వాత టెస్ట్ క్రికెట్‌లో భారత్‌కు విరాట్ కోహ్లీ బలమైన స్తంభంగా ఉన్నాడు. భారత క్రికెట్ జట్టులో కోహ్లీ ముఖ్యమైన ఆటగాడిగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ అభిమానులు, చాలా మంది మాజీ క్రికెటర్లు అతను టెస్ట్ క్రికెట్ ఆడటం కొనసాగించాలని కోరుకుంటున్నారు. కోహ్లీ తమ మాట విని ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో ఆడతాడని అందరూ ఆశిస్తున్నారు. ఇది భారత జట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.

## కోహ్లీని ఎంతో మిస్సవుతా

- హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ:** టెస్ట్ క్రికెట్ తనను ఎంతో పరీక్షించిందని, ఎన్నో గుణపాఠాలు నేర్పిందని, ఎంతో ఇచ్చిందని.. గుండె నిండా సంతోషంతో ఈ ఫార్మాట్ నుంచి తప్పు కుంటున్నానని కోహ్లీ తన ఇన్‌స్టా పోస్ట్‌లో పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ నిర్ణయంతో షాక్‌కు గురైన అభిమానులు బీసీసీఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోహ్లీని అవమానపరిచి ఆట నుంచి తప్పుకునేలా చేశారని, ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఈ సమయంలోనే కోహ్లీ రిటైర్మెంట్‌పై గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. అతని ఆటను కొనియాడుతూ ట్వీట్ చేశాడు. మైదానంలో కోహ్లీని ఎంతో మిస్సవుతానని పేర్కొన్నాడు. 'సింహం లాంటి ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తివి నీవు.. నిన్ను.. నీ చిరునవ్వును ఎంతో మిస్సవుతాను'అని గంభీర్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 టెస్టులు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సక్సెస్‌ఫుల్ టీమిండియా కెప్టెన్. అతని సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా 40 మ్యాచ్‌లు గెలిచింది. 2016-19 మధ్య కాలంలో కోహ్లీ పరుగుల మోత మోగించాడు. ఈ మూడేళ్లలో అతను 43 టెస్టుల్లో 66.79 సగటుతో 4,208 రన్స్ చేశాడు. ఆడిన 69 ఇన్నింగ్స్‌ల్లో 16 శతకాలతో పాటు 10 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. ఈ కాలంలోనే కోహ్లీ వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగాడు.

## టెస్టు జట్టుకు కెప్టెన్‌ను ఎంపిక పనిలో బీసీసీఐ

**ముంబై:** బీసీసీఐ ప్రస్తుతం టీమ్‌ఇండియా టెస్టు జట్టుకు కెప్టెన్‌ను ఎంపిక చేసే పనిలో ఉంది. సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల జట్టులో కెప్టెన్ పోస్టు ఖాళీ అయ్యింది. దీంతో టెస్టు జట్టుకు తదుపరి కెప్టెన్ ఎవరు కానున్నారోనని ఆసక్తి నెలకొంది. అయితే ఈ పోస్టు ను సమర్థవంతమైన ఆటగాడితో ఈ పోస్టును భర్తీ చేయాలని సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. కొద్ది రోజులుగా యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయనున్నా రంటూ ప్రచారం సాగుతోంది. అటు సెలక్టర్లు కూడా గిల్ వైపే మొగ్గ చూపుతున్నారని తెలిసింది. అతడికే జట్టు నాయకత్వ బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గిల్ ఎంపిక దాదాపు ఖరారైనట్లు క్రీడా వర్గాల సమా చారం. ప్రస్తుతం టెస్టు జట్టుకు స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే బుమ్రా తరచూ గాయపడుతుండడం వల్ల అతడిని ఆ బాధ్యతల నుంచి తప్పించాలని సెలక్షన్ కమిటీ భావిస్తోంది. ఈ క్రమంలోనే జట్టుకు వైస్ కెప్టెన్‌ను కూడా ఎంపిక చేయనుంది. ఈ విషయంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తాజా సమాచారం. యువ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌ను టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్‌గా నియమించున్నారని తెలిసింది. అయితే యంగ్ బ్యాటర్ పంత్ గత కొద్ది రోజులుగా ఫామ్‌లేమిలో ఇబ్బంది పడుతున్నాడు. తన స్థాయికి తగ్గట్లు ఆడలేకపోతున్నాడు. కానీ, విదేశీ పిచ్‌లపై పంత్‌కు గణమైన ట్రాక్ రికార్డ్ ఉంది. ఫారిన్ పర్యటనల్లో భారత్ విజయాల్లో పంత్‌ది కీలక పాత్ర ఉంది. కాగా, భారత్ వచ్చే నెల ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఇంగ్లాండ్‌తో 5 టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ సిరీస్ జూన్ 20 నుంచి ఆగస్టు 04దాకా జరుగుతుంది. ఈ సిరీస్‌తోనే గిల్ కెప్టెన్‌గా, పంత్ వైస్‌కెప్టెన్‌గా బాధ్యతలు అందుకునే ఛాన్స్ ఉంది.

## మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం

### కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్

హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. ప్రపంచంలోని తల్లులందరికీ, నా కలల కుటు-ంబంతో కలిసి నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రేమతో మీ అంబర్' అంటూ రాసుకొచ్చింది.





## ఎన్టీఆర్ -నీల్ సినిమాలో
# శ్రద్ధా కపూర్

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.

## ఛాన్స్ మిస్ చేసుకున్న
# కాజల్



టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.



# బెంజ్‌లో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడం తో పాటు.. ప్రజెంటర్‌గా వ్యవహరి స్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పాలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

# పాన్ ఇండియా పేరుతో వంచన

### అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు



తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ టస్ట్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల్లో వెలువడుతున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల్లో, పట్టణంలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

మండలాల్లో, అర్బన్, పట్టణ కేంద్రాల్లో పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్

స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు కనీస అర్హత డిగ్రీ ఉండాలి

నోట్: 'ప్రజానావ' సంస్థ పేరుతో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే యాజమాన్యం దృష్టికి తీసుకొస్తే కఠినచర్యలు తీసుకుంటాం

9676667020, 7288825681

Printed, Published and Owned by **Adula Thirupathi**, and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**